## యాదాద్రి స్వామివారి దర్శనానికి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు






2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 9, డిసెంబర్ 2023 8 పేజీలు





# మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం

### నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

**నేడు ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం** | **ముందుగా రెండు గ్యారెంటీలు అమలు**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందనడానికి గ్యారెంటీల అమలే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ప్రజల ఆశలను వమ్ము చేయకూడదనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టిసారించారు. ముందుగా మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ గ్యారెంటీల అమలుకు సంబంధించిన ఫైల్స్‌పై ముఖ్యమంత్రి సంతకాలు కూడా చేశారు. మిగిలిన నాలుగు గ్యారెంటీలను కూడా 100 రోజుల్లోపు అమలు చేసేలా ప్రణాళికను రూపొందిస్తున్నారు.

2వ పేజీలో...

**రూ.10, 20ల నోట్ల కొరతతో**

# ప్రజల ఇక్కట్లు



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 8 ప్రభాతవార్త :** రూ.10, 20ల నోట్ల కొరతతో ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో చిన్న విలువ గల నోట్లు విరివిగా లభించేవి.అప్పుడు చిన్న విలువ నోట్లత్లో ప్రజలు విసిగి చెందేవారు.కానీ నేడు రూ.10, 20ల విలువగల నోట్లు లభించక ముఖ్యంగా చిరువ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.రూ.10ల విలువగల నాణేలు చలామణిలో ఉన్నప్పటికీ ప్రజలు తిరస్కరిస్తున్నారు. దీంతో రూ.10ల నోట్ల కొరత మరింత తీవ్రమైంది. ఈ నాణేలపై ఎంతచైతన్యం తెచ్చినా తీసుకోవడానికి వినియోగదారులు అంగీకరించడంలేదని పలువురు చిరువ్యాపారులు వాపోతున్నారు.

2 లో..

**భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించేంత వరకు**

# ప్రాజెక్టు పనులను అడ్డుకుంటాం



ఆర్డీవోతో భూనిర్వాసితుల వాగ్వివాదం

2 లో..

**మర్రిగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** పూర్తి స్థాయిలో తమ సమస్యలు పరిష్కరించి సంఘటనా స్థలానికి జిల్లా కలెక్టర్ వచ్చి హామీలు నెరవేర్చేంత వరకు ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని లక్ష్మణాపురం గ్రామస్తులు మూకుమ్మడిగా దేవరకొండ ఆర్డీవో బి. శ్రీరాములుతో వాగ్వివాదానికి దిగారు. గత 20 రోజుల క్రితం ప్రాజెక్టు పనులు జరగకుండా నిలిపివేసినందున శుక్రవారం నిర్వాసితులతో మాట్లాడేందుకు ఆర్డీవో గ్రామానికి వచ్చారు. ఆర్డీవో శ్రీరాములు భూనిర్వాసితులతో మాట్లాడుతూ సమస్యలు అంచెలంచెలుగా పూర్తి స్థాయిలో పరిష్కరించబడతాయని, నిర్మాణ పనులను నిర్వహించేందుకు సహకరించాలని ఆయన కోరారు.

# మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం

మొదటి పేజీ తరువాయి

ప్రమాణ స్వీకారం అనంతరం ఏర్పాటు చేసిన కేబినెట్ సమావేశంలో ముందుగా రెండు గ్యారెంటీలను నేటి నుండి అమలు చేసేలా చర్యలు చేపట్టారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా నేటి నుండి మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలతో పాటు మహిళలు కూడా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టిఎస్ ఆర్టిసి ఉన్నతాధికారులు కూడా ఆయా డిపో మేనేజర్లకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించవచ్చు. నేటి మధ్యాహ్నం మహాలక్ష్మి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఆ తరువాత మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఇదొక నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని, అమలును స్వాగతిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆరోగ్యశ్రీ వైద్య చికిత్స పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే హామీ అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల వరకు వివిధ వ్యాధులకు ఉచితంగా చికిత్సలు చేయించుకునే అవకాశాన్ని ఈ పథకం ద్వారా కల్పిస్తుంది. ఎంతో మంది పేదలు కార్పోరేట్ వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రూ. 10 లక్షల వరకు ఉచితంగా వైద్య చికిత్సలు ఆరోగ్యశ్రీ కింద చేయించుకునేలా వీలు కల్పించడం వారికి ఎంతగానో ప్రయోజనం కలగనుంది. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. దీంతో రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలు కూడా ప్రజలకు వర్తింపజేసేలా చర్యలు చేపట్టడంతో మరింత ప్రయోజనం కలగనుంది. కాగా వివిధ నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలను నేడు ప్రారంభించి ముందుగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించేలా సన్నాహాలు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరికి మంత్రి వర్గంలో చోటు ఇచ్చిన సంగతి తెలిసిందే. మిగిలిన 10 మంది ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నలమాద పద్మావతిరెడ్డి, గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేలు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలూనాయక్, కుందూరు జయవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బీర్ల అయిలయ్య, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా కొత్త ప్రభుత్వం ముందుకు సాగుతుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించడంతో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## యాదాద్రి స్వామివారి దర్శనానికి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ పునర్నిర్మాణంలో స్వామివారి దర్శనానికి వచ్చే దివ్యాంగుల కోసం ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయకపోవడంతో దర్శనానికి వచ్చే దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు స్వామివారి దర్శనానికి వెళ్లాలంటే ఎస్పీఎఫ్ సిబ్బంది కానీ దేవస్థాన సిబ్బంది కానీ వారిని చేతులతో ఎత్తుకొని స్వామివారి దర్శనం తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా ఆలయ అధికారులు ఈ విషయంపై దృష్టిసారించి దివ్యాంగులు, వృద్ధుల కోసం నేరుగా వీల్ చైర్‌లో తూర్పు రాజగోపురం గుండా ఆలయానికి చేరుకునే వారికోసం సులువైన మార్గాన్ని ఏర్పాటు చేయాలని స్వామివారి దర్శనానికి వచ్చే దివ్యాంగులు కోరుతున్నారు.

## రూ.10, 20ల నోట్ల కొరతతో ప్రజల ఇక్కట్లు

మొదటి పేజీ తరువాయి




విద్యనభ్యసించిన వారు, చైతన్యవంతులు డిజిటల్ పేమెంట్లు, ఫోన్‌పే, గూగుల్‌పే చేస్తున్నప్పటికీ నిరక్షరాస్యులు, స్మార్ట్‌ఫోన్ ఉపయోగించనివారు ఈనోట్ల కోసం అవస్థలు పడుతున్నారు. కొన్ని సమయాల్లో నెట్‌వర్క్ పనిచేయక డిజిటల్ పేమెంట్లు చేయలేకపోతున్నారు. నెట్‌వర్క్ సమస్యతో మరికొన్ని సమయాల్లో పేమెంట్లు చేసినప్పటికీ ఖాతాలో జమ అవుతున్నాయో లేదో తెలుసుకోలేకపోతున్నారు. ముఖ్యంగా పాన్‌షాప్‌లు, కూరగాయల దుకాణాలు, టీ స్టాల్స్, పానీపూరి బండ్లు, ఆటో కార్మికులు, రిక్షా కార్మికులు, వివిధ చేతివృత్తులు చేసుకునే వారు చిన్న విలువగల నోట్ల కొరతతో కొన్ని సమయాల్లో వ్యాపారాన్ని వదులుకోవలసి వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ అధికారులు గమనించి ఈ నోట్ల కొరతను తీర్చాలని కోరుతున్నారు.

## రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీక దీపారాధన



**రాజాపేట ప్రభాతవార్త:** ఏకాదశి పర్వదినం కార్తీక మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తులు సామూహిక దీపారాధన నిర్వహించారు. వేకువజామున తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో తులసి, ఉసిరి, బిల్వదలాల చెట్ల వద్ద దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శేఖర్, బెజుగం శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, ఆడెపు శేఖర్, బిర్రు శ్రీనివాసులు, ఉప్పల రమేష్, వి.శ్రీమాన్, పి.రామ్‌చరణ్, పి.సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించేంత వరకు ప్రాజెక్టు పనులను అడ్డుకుంటాం

మొదటి పేజీ తరువాయి

అయినప్పటికీ గ్రామస్తులు ససేమిరా అంగీకరించకపోగా గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు, 18 సంవత్సరాలు నిండిన నిర్వాసితులకు, అదే విధంగా భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం, ఉపాధి కల్పించడంలో పూర్తి స్థాయిలో విఫలమైందని అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం మొదలు నుండి ఇప్పటి వరకు 10 నుండి 15 మంది నిర్వాసితులు చనిపోయారని, వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం అందించలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం పరిధిలోని ఉప్పరిగూడ సర్వే నెంబర్ 1146లో 128 ఎకరాలలో ఉన్న ప్రభుత్వ భూమిలో తమకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరినప్పటికీ ఇంత వరకు దృష్టిసారించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామంలోని 250 మంది రైతులకు పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిచో నిర్మాణ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. 2 వేల ఎకరాలలో రూ. 6180 కోట్లతో నిర్మించే ప్రాజెక్టు పనులు మా గ్రామస్తులకు ఉపాధి కల్పించకూడదా అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంగిరేకుల పాండు, పిఏసిఎస్ చైర్మన్ నర్సిరెడ్డి, ప్రాజెక్టు అధికారులు యలమందయ్య, సతీష్‌రెడ్డి, జానునాయక్, శైలజ, నరిత, జైల్‌సింగ్, సుధాకర్, నాంపల్లి డిప్యూటీ తహసీల్దార్ ఇస్హాక్ ఉన్నారు. మల్లేపల్లి ఇంచార్జి సిఐ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి ఎస్ఐ లచ్చిరెడ్డి, మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

## విజయోత్సవాలను విజవంతం చేయాలి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

తెలంగాణ సాధనకు కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకలు అదే విధంగా నూతనంగా ఎన్నికైన శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహిస్తున్న ఘనమైన వేడుకలను నేడు నార్కట్‌పల్లి బస్టాండ్ వద్ద నిర్వహించనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోమటిరెడ్డి సోదరుల అభిమానులు, వేముల వీరేశం అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నార్కట్‌పల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.

## రఘునాథపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో మర్కుక్ శ్రీ యతివర భావానంద భారతి స్వామివారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాథపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక మాసం బహుళ పక్షం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి చిన్న గౌరాయపల్లి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ సంకీర్తన చేయడం జరిగింది. భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, బొద్దుల వెంకటేశం, బింగి శివరాజ్, కటకం సంతోష్, చెన్న బాల సిద్దులు, కటకం శ్రీనివాస్, బెజగం ఆత్మలింగం, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, దుదుక బాలాజీ, బింగి అశోక్, రేగొండ వెంకటేశం, చిప్ప సుదర్శన్, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, బొద్దు పాండరి, బల్ల నాగభూషణం, ఆడెపు శివ, చెన్న నరసింహులు, లోక శ్రీనివాస్, సామల గౌతమ కృష్ణ, సామల రమేష్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ మాత పూజలు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవీ నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్‌లో గల ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీశ్రీ వాసవీమాత అమ్మవారికి మండల ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకములు, సుగంధద్రవ్య అభిషేకములు, పట్టువస్త్రాలంకరణ, కనకాభిషేకములు, నిర్వహించిన అనంతరం వాసవీ చరిత్ర పారాయణము, సహస్రనామపారాయణము, భజనలు నిర్వహించి అమ్మవారిని స్తుతించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి, హైదరాబాదులకు చెందిన ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# ట్రస్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

ఎన్‌వివిఎస్ ట్రస్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ కార్యనిర్వహణ కార్యదర్శి పి.నర్సిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల సత్యవతి హాస్పిటల్‌లో సాయుధ పోరాట యోధులు, సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు మల్లు వెంకటనరసింహారెడ్డి (ఎంవిఎన్) 19వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండ ఐఎంఏ సహకారంతో సత్యవతి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రతి ఏటా నిర్వహించే ఉచిత మోకాలు చిప్పల శస్త్ర చికిత్సలను ఈసారి కూడా విజయవంతం పూర్తి చేశారు. ఈ సందర్భంగా సత్యవతి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వహణ కార్యదర్శి పి.నర్సిరెడ్డి మాట్లాడుతూ ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతినెల మూడవ ఆదివారం నర్రా రాఘవరెడ్డి ప్రజావైద్యశాల ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బిపి, పక్షవాతం, ఫిట్స్ ఉన్నసుమారు 300 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా అక్టోబర్ 12వ తేది ఆర్థోపెడిక్ డే సందర్భంగా 150 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే కాకుండా ఎక్స్‌రేలు స్కానింగ్‌లు కూడా ఉచితంగానే చేసినట్లు తెలిపారు. ఆమనగల్లుకు చెందిన 65 సంవత్సరాల వృద్దురాలికి శస్త్ర చికిత్స చేశామని,రోగి మరొక రెండు మూడు రోజుల్లో మామూలుగా నడవగలుగుతుందని తెలిపారు.డాక్టర్ చైతన్య, వైద్యశాల మేనేజ్మెంట్ సూరేపల్లి సత్యం, కంప్యూటర్ ప్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ సారి ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఝాన్సీ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 8:*



ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా అనుముల మండలం శ్రీనాధపురం గ్రామానికి చెందిన చింతకాయల ఝాన్సీ రెండవ సారి ఎన్నికయ్యారు. ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు డిల్లీలో 69వ జాతీయ మహాభలు నిర్వహిస్తుండగా 42వ రాష్ట్ర మహాసభలలో రెండవ సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి సారిగా మహిళా రాష్ట్ర కార్యదర్శిగా ఝాన్సీ ఎన్నిక కావడం విశేషం. సంవత్సరా కాలంగా ఝాన్సీ విద్యారంగ, నిర్యోగ సమస్యలపై పోరాడుతూ ఏబీవీపీ చేపట్టిన అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంది. దీంతో అమెను మరోసారి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంస్థ అయిన ఏపీబీవోలో పని చేయడం గర్వంగా ఉందని తెలంగాణ రాష్ట్రానికి మొట్టమొదటి సారిగా మహిళను రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం ఈరాష్ట్ర గొప్ప విశిష్టత అని గర్వపడుతున్నట్లు తెలిపారు. తన నియామాకానికి సహాకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి...
## మంత్రి పదవి ఇస్తే మా సమస్యలు పరిష్కారమవుతాయి: భూనిర్వాసితులు

*మర్రిగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని, భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో నాటి నుండి నేటి వరకు కూడా తమ వెన్నుదన్నుగా ఉంటున్నాడని నాంపల్లి మండలం లక్ష్మణాపురం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ అంగిరేకుల పాండు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ భూములు కోల్పోయినప్పటికీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో సమస్యలు పరిష ్కరించకపోవడం గమనార్హమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేసిన రాజగోపాల్‌రెడ్డితోనే కొంత మేరకు సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా గాలికొదిలేశారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమ సమస్యలు పరిష్కరించ బడతాయనే ఆశతో ఎదురు చూస్తున్నామని తెలి పారు. అందుకు మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి భూనిర్వాసితుల సమస్యలు పరిష్క రించడంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదనే విధంగా ఈ ఎన్నికల్లో రైతులను గోస పెట్టిన కెసిఆర్ ప్రభుత్వం కూలిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు మల్లయ్య, వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, లింగయ్య, ఈశ్వర్‌రెడ్డి, వెంకటమ్మ, లక్ష్మమ్మ, సత్తమ్మ, పద్మమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను పరామర్శించిన జానా

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 8:*



మాజీ సీఎం కేసీఅర్‌ను హైదరాబాద్‌లోని యశోద్ అస్పత్రిలో శుక్రవారం మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి దంపతులు, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు పరామర్శించారు. అంతకు ముందు జానారెడ్డి పరీక్షల నిమిత్తం అదే అస్పత్రికి వెళ్లగా అదే అస్పత్రిలో కేసీఅర్ ఉన్నాడని సమాచారం తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈసందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎల్ కేసీఅర్ త్వరగా కోల్కొని ప్రజాజీవితంలోకి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఆడపిల్లలను రక్షించుకుందాం...సృష్టి కాపాడుదాం..

-బేటి బచావో- బేటి పడావోపై గుడిపల్లి సెక్టార్లులో అవగాహన సదస్సు

-ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ మంజుల

*పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్08,ప్రభాతవార్త:*



సమాజంలోని ఆడపిల్లలను,మహిళలను సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని గుడిపిల్లి సెక్టారు సూపర్ వైజర్ కె,మంజుల అన్నారు,శుక్రవారం నాడు మండలంలోని గుడిపల్లి సెక్టార్లులోని సురేపల్లి,రాయనపాలెం,ఘనిపల్లి,కేశంనేనిపల్లి,రోళ్లకల్,మదాపురం,ఘట్‌నెవ ంలిపురం గ్రామలలోని అంగన్‌వాడి టీచర్స్‌కు,తల్లిదండ్రులకు,ఆశా కార్యకర్తలకు బేటి బచావో- బేటి పడావోపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్బంగా ఐసిడిఎస్ అధికారి కె.మంజుల మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కోరకు ఉన్న చట్టాలు,హక్కులపైన వారికి అవగాహణ కల్పించారు.మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడటంతో పాటు ముందంజలో ఉండాలని అన్నారు.గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వలన వచ్చే అనార్ధాలు గురించి తెలియ చేయాలని ఆమె తెలిపారు,యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్లు చేయాలన్నారు.మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని సూచించారు,అమ్మాయిలు,అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామలలోని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ లక్ష్మి,ఆయా పెద్దులమ్మ తదితరులు పాల్గొనా ్నరు.

# దళిత మహిళను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**చిట్యాల, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** నల్లగొండ మండలంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళను దారుణంగా చున్నితో ఉరిపెట్టి రాళ్ళతో కొట్టి చంపిన వహీదును, మరికొంతమందిని కఠినంగా శిక్షించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. దోషుల ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మంజుల కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు ఒకరికి ప్రభుత్వం ఉద్యగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి క్రీడ మేళాకు సర్వం సిద్ధం

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 9వ రాష్ట్ర స్థాయి క్రీడలు బాలుర విభాగంలో నేటి నుండి 12 వరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల రాజాపేట నందు నిర్వహింబడుతుందని, ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జోన్లకు సంబంధించిన 1171 మంది విద్యార్థులు ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, క్యారమ్స్, చెస్ క్రీడలలో నిర్వహింపబడుతుందని, ఈ క్రీడలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు బాధ్యతలను అప్పగించడం జరిగిందని, ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయబడినవని యాదాద్రి ఆర్‌సిఓ, క్రీడల ఓవరల్ ఇంచార్జ్ ఎన్.రజిని ఒక ప్రకటనలో తెలిపారు.



# ప్రమాదకరంగా మారిన కేబుల్ కనెక్షన్ తవ్వకాల గుంతలు

*మర్రిగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

కేబుల్ కనెక్షన్ కోసం మర్రిగూడ నుండి యరుగండ్లపల్లి వరకు రోడ్డు వెంబడి తీసిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. గత రెండు నెలల క్రితం చేపట్టిన గుంతలను తీసి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టకుండా గాలికొదిలేశారు. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకు పూడ్చి వేసిన తవ్వకాలు కుంగిపోయి ప్రయాణీకులు, వాహనాల రాకపోకలకు, మూగజీవాలకు ప్రమాదకరంగా మారాయంటూ సదరు రెండు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా మర్రిగూడ మండల కేంద్రంలోని చౌరస్తా నుండి బసా ్టండ్ వరకు అదే విధంగా రాజీవ్‌గాంధీ విగ్రహం నుండి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వరకు కూడా ఇలాంటి గుంతలు ప్రమాదకరంగా కోకొల్లలు గా కనిపిస్తున్నాయి. ఆర్ అండ్‌బి అధికారులు నిద్రమత్తు నుండి మేల్కొని గాలికొదిలేసిన కాంట్రాక్టం లపై సత్వర చర్యలు తీసుకుని మరమ్మత్తు పనులను పునరుద్ద రించాలని మండల కేంద్రంలోని ప్రజలు కోరుతున్నారు.



## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

నడిగూడెం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రిగా నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రమైన నడిగూడెం, పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్‌లు మాటా్లడుతూ రాష్ట్ర భవిష్యత్, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్య పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలపై సంతకాలు కూడా చేశారన్నారు. నేడు సోనియాగాంధీ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల మంజూరుకు డిమాండ్

నడిగూడెం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త

రేషన్ కార్డులకై ఎంతో మంది ధరఖాస్తులు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వేలాది మంది రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలంటే రేషన్ కార్డులు అవసరం ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా కార్డులు మంజూరు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ధరఖాస్తులు చేసుకుని ఎంతో మంది రేషన్ కార్డుల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నారు. ఆరోగ్య సేవలకు దూరమవుతున్నారు. రేషన్ కార్డులు ఉన్న వారికి మాత్రమే ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తున్న నేపథ్యంలో రేషన్ కార్డుల అవసరం ఎంతగానో ఉంది. మండలంలో ఎంతో మంది ధరఖాస్తులు చేసుకుని రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నప్పటికీ అధికారుల నుండి అంతగా స్పందన రాలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరినందున పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే తెలుపు రేషన్ కార్డుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీధర్‌ను పరామర్శించిన మేడి హరికృష్ణ

చిట్యాల రూరల్,డిసెంబర్ 08, (ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన యువకుడు ఒర్సు శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ శుక్రవారం ఆసుపత్రికి వెళ్ళి బాధితుడిని పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సలహాలతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వైభవంగా కనకదుర్గా దేవి విగ్రహ ప్రతిష్ట

నాగార్జునసాగర్, డిసెంబర్ 08, (ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ సమీపంలోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో శుక్రవారం నాడు కనకదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి ప్రత్యేక పూజలతో చండీ హోమము రుద్రాబిషేకము నిర్వహిస్తున్న ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం నాడు ముగిసింది. ఆలయ పూజారి నిర్వాహకులు జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నెల్లికల్లు గ్రామానికి చెందిన గాసూతల కోటిరెడ్డి, రాంబాయమ్మ, దంపతులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దామోదర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంతో ప్రత్యేక కలిగిన వరసిద్ధి వినాయక దేవాలయాన్ని సందర్శించి కనకదుర్గాదేవి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు భక్తులను కోరారు.

# కమ్యూనిస్టులకు గెలుపు, ఓటములు సహజం

కోదాడ రూరల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై విశ్లేషించుకుని భవిష్యత్‌లో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సీపీఎం పార్టీ కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కమ్యూనిస్టులు గెలిచినా, ఓడినా ప్రజాపక్షమే ఉంటారన్నారు. సీట్లు ముఖ్యం కాదన్నారు. సూర్యాపేట జిల్లాలో ప్రజా పునాది కలిగిన కోదాడ, హుజూర్‌నగర్‌లో సీపీఎం ఒంటరిగా పోటీ చేసిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఇతర పార్టీలు విచ్చలవిడిగా మద్యం, డబ్బు వెదజల్లి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి గెలిచారన్నారు. రెండు నియోజకవర్గాల్లో రూపాయి పంచకుండా ప్రజల ఓట్లను పొందిన ఏకైక పార్టీ సీపీఎం మాత్రమే అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చిన ఫలితాలను విశ్లేషించుకుని భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా దెబ్బతిన్న పత్తి, వరి పంటలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మా పార్టీ సంపూర్ణ సహాయ సహకారాలు అంది స్తామన్నారు. ప్రజా, కార్మిక, రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు నిర్వహిస్తా మన్నారు. చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జిల్లేపల్లి నర్సింహరావు, దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగణుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జుట్టుకొండ బసవయ్య, సీపీఎం సీనియర్ నాయకులు రాపోలు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయండి

మునగాల, డిసెంబర్ 8 (ప్రభాతవార్త

ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్‌సేవక్‌ల పిలుపు మేరకు ఈ నెల 12 నుండి గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి. నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, సీనియర్ ఉద్యోగులకు 2, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ. 5 లక్షలకు, గ్రాట్యుటీ రూ. 5 లక్షలకు పెంచాలని, కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, టార్గెట్ మేళా వేధింపులను నిలిపివేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెను చేపట్టినట్లు తెలిపారు. ఈ సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో బిపిఎంలు, ఎబిపిఎంలు వెంకటరమణారెడ్డి, బ్రహ్మాచారి, మన్సూర్‌అలీ, పుల్లయ్య, యాకన్నా, సనిల్, సందీప్, నరేష్, దివ్య, స్వాతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనంలో సంఘమిత్ర బ్యాంక్

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 08,(ప్రభాతవార్త:



ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ సంఘమిత్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందరిమన్ననలను పొందు చున్నదని జిల్లా కో ఆపరేటివ్ అధికారి రేపల్లె కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సంఘమిత్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను పట్టణంలోని ప్రకాశం బజార్ మెయిన్‌రోడ్డు గల నూతన భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఆనంతరం బ్యాంక్ చైర్మన్ సంగం రామకృష్ణని డైరెక్టర్లను అభినందించారు. బ్యాంక్ చైర్మన్ సంగం రామకృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఖాతాదారుల సేవయే పరమావధిగా పనిచేస్తూ ప్రతి సంవత్సరం లాబాల బాటలో పయనిస్తుందని తెలిపారు. ఖాతా దారులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా మా మెరుగైన సేవలను అందిస్తూ నూతన భవనం లో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శివకుమార్, విజయకుమార్, బ్యాంక్ వైస్ చైర్మన్ పల్నాటి శైలజ, డైరక్టర్లు పి.చక్రపాణి, పి.చండికేశ్వర్, జి. వెంకటేశ్వర్లు, ఏ.లక్ష్మయ్య, వై.శ్రీనివాసరావు, మహ్మద్ షరీఫ్, బ్యాంక్ సీఈఓ యండి నజీరొద్దిన్,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణస్వామి వ్రతాలు

నడిగూడెం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త

స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో భాగంగా శుక్రవారం ఏకాదశిని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి పాలు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. పట్టు వస్త్రాలను కూడా సమర్పించారు. కార్తీక మాసంలో ఏకాదశి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకుంటే పుణ్య ఫలితాలు కలుగుతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ క్రమంలోనే వ్రతాలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు.



ఏకాదశి వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ప్రసవాలు ప్రభుత్వ హాస్పిటల్‌లో అయ్యే విధంగా ప్రోత్సహించాలి






**-డా.కోటా చలం, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి**

***తుంగతుర్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:***

నేడు తుంగతుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌లో నిర్వహించిన వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తల సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.కోటా చలం మాట్లాడుతూ గర్భిణీ, మహిళలకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించాలని, ప్రతిరోజు ఐరన్ మాత్రలు వేసుకునే విధంగా, ప్రసవాలు ప్రభుత్వ హాస్పిటల్‌లో అయ్యే విధంగా గర్భిణీ మహిళలను ప్రోత్సహించాలని కోరారు. డ్రై డే నిర్వహించి గ్రామాలలో దోమల పెరుగుదలను అరికట్టే విధంగా ప్రజలను చైతన్యపర్చాలని, పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాలు నూరుశాతం కావాలని, అసంక్రమణ వ్యాధులు హైపర్ టెన్ ్షన్, డయాబెటిస్ వ్యాధి నిర్ధారణ కొరకు 30సంవత్సరాలు పైబడిన వారిని స్రీ ్కనింగ్ పూర్తి చేయాలని, క్షయ, లెప్రసీ వ్యాధుల నిర్ధారణకు గ్రామాల లో క్యాంప్‌లు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డా.లింగమూర్తి, హెచ్ఈఓ సముద్రాల సూరి, పిహెచ్ఎస్ ఆకారపు సైదమ్మ, జి.జానకమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు డా.విజయ్, డా.భూమిక, డా.పర్మానాయక్, తేజ, మౌనిక, సరిత, హెల్త్ అసిస్టెంట్‌లు గాజుల సోమయ్య, నర్సింహచారి, నవీన్‌కుమార్, భారతి, స్వాతి, జయమ్మ, బేబి, రూప, స్వప్న, రజిత, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన అలుగుబెల్లి

***గరిడేపల్లి,డిసెంబర్ 8 ప్రభాతవార్త***



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారోత్సవం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డిని గరిడేపల్లి మండలం పొ నుగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు అలుగుబెల్లి రవీందర్‌రెడ్డితన మిత్రబృందంతో కలిసి శుక్రవా రం శుభాకాంక్షలు తెలిపారు.హైదరాబాద్‌లోని రెడ్డి హాస్టల్ ఉన్న సమయంలో స్నేహితులుగా ఉన్న రేవంత్‌రెడ్డి నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావటం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో కష్టపడి ఈస్థాయికి చేరిన స్నేహితుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఆనాడు రెడ్డి హాస్టల్‌లోఉన ్న మిత్రబృందంతో కలిసి శుభాకా ంక్షలు తెలిపినట్లు రవీందర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. చిన్నవయస్సులో అందరి మనస్సుల్లో స్థానం సం పాదించుకుని ఈస్థాయికి వచ్చిన రేవంత్‌రెడ్డి ఎంతో పటు దల ఉన్న వ్యక్తి అని ఆపట్టుదలతో తెలంగాణ చరి త్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని,రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయేవిధంగా పాలన అందించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షేక్ అసిఫ్

***తుంగతుర్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:***



నూతన తెలంగాణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తుంగతుర్తి మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అసిఫ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఒక బలమైన శక్తిగా గత 40సంవత్సరాల నుండి వీరి కుటుంబ సభ్యులు కోదాడ, హుజూర్‌నగర్ నుండి ఎమ్మెల్యేగా, ఎంపిగా జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కూడా మంత్రిగా ప్రజలకు సేవలందించారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన నేను ఉన్నానంటూ వారికి అందుబాటులో సేవలందిచడం గత పది సంవత్సరాల నుండి తెలంగాణ ప్రభుత్వంలో ఏమి సాధించలేక నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందుల పాలు కావడం వైద్య విద్యారంగాన్ని విస్మరించడం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుక తినడం తప్ప బాగు చేసింది ఏమి లేదన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ప్రజల ఇబ్బందులను తెలుసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రకటించడంతో మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. ఈరోజు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ మనమందరం ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన శుభసందర్భంగా మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ ్ఞతలు తెలియపరుస్తూ రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తుందన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటాం

**బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం**

***తిరుమలగిరి 08 ప్రభాతవార్త***



జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తామని బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం నాడు బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపటి గెలుపే అని ఆయన తెలిపారు. ఓటమికి కార్యకర్తలతో సమీక్షించి పార్టీ ప్రక్షాళన చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్‌పై వ్యతిరేకతపై కాంగ్రెస్ గాలి వీచిందని ప్రజలు ఆదరించిన వారే రాజకీయాలలో ఉండాలని చెప్పారు. గెలిచిన ఓడిన ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమని చెప్పారు. రాజకీయంలో అహంకారం పనికిరాదని ఆయన తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఆనాడైనా ఈనాడైనా ప్రతిపక్షం అంటే బిజెపి అని ఆయన చెప్పారు. ముందుగా అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ చక్రవర్తి, దీనదయాళ్, యాదగిరి, బంగారు స్వామి, హనుమంతు, యశ్వంత్, అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

***తిరుమలగిరి సాగర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:***



అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసి, పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని తిరుమలగిరి మండలం రాజవరం గ్రామస్థులు కోరారు. శుక్రవారం రాజవరం గ్రామస్థులు నల్లగొండ జిల్లా కేంద్రంలో పశువైద్యశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలోని రాజవరం, చుట్టుపక్కల నాలుగుతండాల రైతులకు పశువైద్యశాలలో గత కొంతకాలంగా డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో లేక గ్రామాల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అ ప్రాంతాల్లో పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు అధిక సంఖ్యలో చనిపోతున్నాయన్నారు. దీనికి కారణం డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాజవరం, చుట్టుపక్కల తండాలలో పూర్తిస్థాయి పశువైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి రైతులను అదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో దుగ్గె వెంకన్న, మేకల భిక్షం, దుగ్గె సైదయ్య, పోలేపల్లి సైదులు, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

# తనదైన శైలిలో సమాజ సేవలో కడారి లక్ష్మణ్ ముందు

***చండూరు,8డిసెంబర్,ప్రభాతవార్త:***



ఒకపక్క ఉద్యోగం చేసుకుంటూ మరోపక్క తనదైన శైలిలో మానవతాదృక్పదంతో సాయం చేస్తున్నారు కడారి లక్ష్మణ్. చిన్నతనంనుండే సమాజానికి సాయం చేయాలన్నా ధృక్పదం కలిగిన వ్యక్తి. వివరాల్లోకి వెళ్తే.... మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలంలోగల ఇడికుడ గ్రామానికి చెందిన వ్యక్తి కడారి లక్ష్మణ్.ఈయన 2002లో ఉస్మానియా క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్ ఎంసిఏ పూర్తి చేశారు. టెన్త్,ఇంటర్‌లో టాపర్‌గా నిలిచారు. చిన్నతనంనుండే టెన్, ఇంటర్, ఐఐటి విద్యార్థులకు ఫ్రీగా ట్యూషన్‌లు చెబుతూఉండేవారు. అప్పట్లో ఇదే గ్రామంలో దేవాలయానికి తనవంతుగా 50వేల రూపాయలను అందజేశారు. ప్రపంచంలో టాప్ 5వ కంపెనీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు.ఒకపక్క ఉద్యోగం చూసుకుంటూ 20మందికి పైగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.అంతేకాకుండా కళాశాలలో చేరాలనుకునే విద్యార్థులకు యాజమాన్యంతో మాట్లాడి తక్కువ ఫీజుతో సీటు ఇప్పించినట్లు తెలిపారు. రియల్‌ఎస్టేట్ రంగంలో అత్యున్నత నైపుణ్యం కలిగిన ఆయన రాజకీయ రంగంలో సైతం ధీటుగా ప్రశ్నించే వ్యక్తి. 2018సంవత్సరంలో ఆ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీనుండి పోటి చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు.అయినా చెక్కు చెదరకుండా గ్రామంలో ప్రజా సేవ చేసుకుంటూ హైద్రాబాద్‌నుండి నెలకు మూడుసార్లు తన స్వగ్రామానికి వచ్చి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కార దిశగా గుర్తింపును సంపాదించుకున్నారు. ఆ గ్రామంలో కడారి లక్ష్మణ్ అనగానే ప్రతి ఒక్కరికి గుర్తుండేలా మంచి పేరు సంపాదించారు. ఇటీవల మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గ్రామంలో 207 ఓట్ల మెజార్టీతో గెలుపొందించారు. ముందుముందు భవిష్యత్తులో తననుండి ఉన్నదాంట్లో సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# ఘనంగా ద్వాదశ శ్రీలక్ష్మీనారాయణ స్వామి మహాయజ్ఞం

**కట్టంగూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ద్వాదశ ఏకాదశి శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి మహాయజ్ఞ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఏడాది పాటు ఏకాదశి పర్వదినం రోజున శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి మహాయజ్ఞాన్ని నిర్వహించాలని సంకల్పించి శ్రీకారం చుట్టిన ఈయజ్ఞ క్రతువు శుక్రవారం నాటి ఏకాదశితో ద్వాదశ (12వ) యజ్ఞాలు పూర్తయ్యాయి. ఆలయ పూజారి శ్రీరామదుగు శ్రీనివాసశర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య యాగ క్రతువును జరిపించారు. ఈసందర్భంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవారికి,జగన్మాత కనకదుర్గాదేవి, శ్రీచక్రం, శివలింగానికి పంచామృతాభిషేకాలను భక్తి ప్రపత్తులతోచేశారు. ఈసందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాసశర్మ మాట్లాడుతూ కార్తీక మాసం ఏకాదశి పర్వదినం రోజున లక్ష్మీనారాయణ స్వామివారి మహా యజ్ఞం నిర్వహిస్తే సకల పాపాలు హరించి పుణ్యఫలం సిద్ధిస్తుందన్నారు. సందర్భంగా మూలవిరాట్లకు ప్రత్యేక అలంకరణ చేశారు.కార్తీక మాసం శుక్రవారం ఏకాదశి చాలా అరుదుగా వస్తుందని ఈరోజుకు ప్రత్యేకత ఉందని తెలిపారు. యజ్ఞ కార్యక్రమంలో భక్తులు రామదుగు శశిరేఖ,కొత్త శోభ, బండారు నాగమ్మ,గుండు ఇల్లందుల మణెమ్మ, కొంపెల్లి మంగమ్మ, జెల్లా ఇందిరమ్మ, దోరేపల్లి పద్మ, కాపుగంటి రాజ్యం,రెడ్డిపల్లి సైదులు,బండారు అరుణ్ కుమార్ గుప్త, లింగంపల్లి ఎల్లమ్మ,కల్పన పాల్గొన్నారు.

## స్వామివారికి ఘనంగా సహస్రనామ ఫలపుష్పార్చన

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహవేణుగోపాలస్వామి దేవస్థానంలో శు క్రవారం కార్తీకమాస బహుళ ఏకాదశి సందర్భంగా స్వామివారికి సహస్రనామ ఫలపుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానంలో ప్రతి శుక్రవారం నిర్వహించే గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణఅధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, ఆలయ అర్చకు లు ముడుంబై మనోహరాచార్యులు, ముడుంబై దామోదరాచార్యులు, రంగాచార్యులు, బాలబోయిన రామ చంద్రయ్య, నాగమణి, ములుగు రవితేజ, శ్రీకృష్ణ, మంజుల, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం పట్ల హర్షం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి ఎన్నో పోలీస్ కేసులు నమోదైన తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న అన్ని కేసులను సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడ్డ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయడం పట్ల హుజూర్‌నగర్ నియోజకవర్గ మలిదశ ఉద్యమకారులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఇందిరాచౌక్‌లో ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను కేవలం ఉద్యమాల కోసం కొట్లాటల కోసం వాడుకోవడం చేసింది తప్ప రాష్ట్ర సాధన కోసం తమ త్యాగాలను గుర్తించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులను గుర్తించడం ఎంతో గొప్పదన్నారు. అలాగే ప్రభుత్వ పదవుల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు కెఎల్.ఎన్.రావు, ఎడ్ల విజయ్, ఎండి.లతీఫ్, శీలం వీరయ్య, దుండిగల నారాయణ, చిలకరాజు సైదులు, దగ్గుపాటి బాబూరావు, మార్బ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని శాలిగౌరారం ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు అన్నారు. శుక్రవారం మండలంలోని శాలిగౌరారం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు గంగభవానీ రెడ్డి బెంచీలను అందజేశారు. వీరిలాగే దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇటువంటి వసతులను అందించి విద్యార్థులకు సహకరించాలని ప్రధానోపాధ్యయులు కోరారు.

## వైభవంగా కార్తీక ఏకాదశి ఉత్సవములు

మేళ్లచెరువు డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, దుర్గాదేవి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో శుక్రవారం కార్తీక ఏకాదశి ఉత్సవములు, శ్రీసత్యనారాయణస్వామి వ్రతములు, 24 గంటల ఏకానామ దైవ నామస్మరణలు ,కార్తీకదామోదర అభిషేకములు, అర్చనలు, దీపారాధనలు, ఆకాశ దీపోత్సవములు, గుడిసేవలు, అనేక ప్రత్యే క పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్,డిసెంబర్ 08, ప్రభాతవార్త:



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్నశ్రీ సాయిబాబా ఆలయంలో కొలువైన సాయినాథుడిని ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకంతో పాటు పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలు సామూహికంగా సత్యసాయి వ్రతాలు చేశారు. భక్తులు సాయిబాబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు బాబాను కీర్తిస్తూ పాటలు పాడుతూ, కోలాటాన్ని ప్రదర్శించడంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం కార్తీక మాసం సందర్భంగా వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిసేవకులు సేవకులు శకుంతల, హైమావతి, వాణి, రవి, రామమూర్తి, రేగొండి వేణుమాధవ్, చక్రమ్మ, నాగలక్ష్మి, చరిత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన

మిర్యాలగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో లిటిల్‌ఫ్లవర్‌స్కూల్‌లో శుక్రవారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే పేరుతో శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించారు. 5వ తరగతి బాలబాలికలు వివిధ రకాల నమూనాలతో ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిగా మిర్యాలగూడ ఎంఇఓ బాలాజీనాయక్ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులు వివిధ విషయాల పట్ల ఎంతో వ్యయ ప్రయాసలతో తయారు చేసిన నమూనాలను తిలకించి విద్యార్థుల అద్భుత పనితీరును, ఉపాధ్యాయులను అభినందించారు. పిల్లలు వివిధ శాస్త్ర, సాంఘీ, గణిత, ప్రకృతి, ఇతర సాంకేతిక విషయాల పట్ల అకట్టుకునేరీతిలో రూపాలను తయారు చేసి అందరి దృష్టిని అకర్షించారు. ఈ కార్యక్రమంలో అధిత్యపాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.కె.జయరాజన్, వైస్ ప్రిన్సిపాల్ జిన్సీ జయరాజన్, బోధనా సిబ్బంది వినీష్‌కుమార్, మధునాయక్, శంకర్‌బాబు, రమేష్‌కుమార్, వినోద్ చంద్రన్, పద్మ, పద్మావతి, జ్యోతి, సరిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## మర్రు పాండురంగారావు ఔదార్యం

### -మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన మల్లిగారి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మర్రు పాండురంగారావు శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని భార్య యాదమ్మకు రూ.1000, 25 కిలోల బియ్యం అందజేశారు. గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా పాండురంగారావు ఈ విధంగా ఆర్ధిక సహాయం చేస్తూ తన ఔదార్యాన్ని చాటుకుంటారని గ్రామ ప్రజల మన్నలను పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, మర్రు మీనా రావు, గునమోని శ్రీనివాస్, కాయితి శ్రీనివాస్ రెడ్డి, మల్లిగారి యాదయ్య, పల్లెటి నర్సింహ, రొడ్డ శ్రీనివాస్, నర్సింహ, శివ, తిరుపతి, సాయి, రామలింగం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా పోటీలు

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని గురుకుల పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో మొత్తం 48మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు రీజనల్ కో-అర్డినేటర్ షకీనా తెలిపారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన అనంతరం అమె మాట్లాడుతూ విజేతలు త్వరలో మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా కార్యదర్శి కె.ఇందిరారెడ్డి, ప్రిన్సిపల్ నర్సింహ్మారెడ్డి, సందీప్‌కుమార్, నర్సిరెడ్డి, ప్రేమ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త

దివ్యాంగులకు 5శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని దివ్యాంగుల ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోల సైదులుముదిరాజ్, రోషన్‌లు కోరారు. సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి దివ్యాంగురాలు రజనికి ఉద్యోగమిచ్చి గౌరవించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తక్షణమే వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా వికలాంగున్ని నియమించడంతో పాటు 2016 చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడప నారాయణ, శ్రావణ్‌కుమార్‌గుప్త, సింగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ సరఫరాకు అంతరాయం

మోతె, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

విద్యుత్ హై టెన్షన్ మరమ్మతుల్లో బాగంగా శనివారం మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంటుంది కావున మండల ప్రజలు గమనించాలని ఏఈ శాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున ప్రజలు గమనించాలని ఆమె కోరారు.

## ఉత్తమ్ పద్మావతికి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

మోతె, డిసెంబర్ 8, ప్రభాతవార్త:



మోతె మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, ముప్పాని విజయపాల్‌రెడ్డి, మేదరమట్ల వెంకటనారాయణ అర్వపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

*చిట్యాల, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సిసిరోడ్డు పనులను, 12వ వార్డులోని ఓపెన్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి పరిశీలించారు. పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, జిట్టా చంద్రకాంత్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, సిపిఎం నాయకులు, శీల రాజయ్య, గంటా శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మిడాల నర్సిరెడ్డి, ఎడ్ల సతీష్, జడల ఎల్లయ్య, గాలి యాదగిరి, నూనె శ్రీను, సామరామకృష్ణరెడ్డి, రెముడాల యాదయ్య, కేమ విష్ణు తదితరులు ఉన్నారు.

## క్రాస్ కంట్రీ పోటిలకు ఎంపికైన లింగస్వామి

*రామన్నపేట, డిసెంబరు8 ప్రభాతవార్త*



మహాత్మగాంధీ యూనివర్సిటీలో గురువారం జరిగిన క్రాస్ కంట్రీ రేస్(10 కె) బాలుర విభాగం పోటీలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్. లింగస్వామి 3వ స్దానం సాధించాడు. మహారాష్ట్రలో జరగబోయే అంతర్ కళాశాలల క్రాస్ కంట్రీ రేస్ పోటీలలో పాల్గొనడానికి అర్హతను సాధించాడు. ఈ ఘనతను సాధించిన లింగస్వామిని కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ రహతఖానమ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, ఏ.వో మంజ్రి, అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ప్రధానోపాధ్యాయులు యతిపతిరావుకు పదోన్నతి వీడ్కోలు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 8 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లోని ఎన్ఎస్‌పి క్యాంప్ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదోన్నతిపై సూర్యాపేట హనుమాన్‌నగర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులుగా వెళ్లిన యతిపతిరావుకు శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా శాలువాలు,పూలమాలలతో సత్కరించి పదోన్నతి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విష్ణుదాస్యం యతిపతిరావు మాట్లాడుతూ తన ఉపాధ్యాయవృత్తిలో హుజూర్‌నగర్ పాఠశాలల్లో విధులు నిర్వహించిన కాలం చాలా విలువైనదని,తన విధి నిర్వహణలో చేసిన కృషి ఫలితమే సాధి ంచిన అభివృద్ధికి తార్కాణం అన్నారు.నా ఆధ్వర్యంలో నడిచిన ఈ పాఠశాల జిల్లాస్థాయిలో 10 సంవత్ సరాలుగా పేరొందిన ప్రాథమిక పాఠశాలగా పేరు తె చ్చుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు.విధి నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ మండల విద్యాధికారి ఎండి.దేవదానం, రాధాదుర్గ, విజయలక్ష్మి, వి.శంకర్, నందిపాటి సైదులు, కళింగారెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు పుల్లీ, లక్ష్మీకాంత్, అరుణకుమారి, హైమావతి, శాంతి, శివయ్య, అనిత, పద్మకుమారి, మానస, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

*ఆలేరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో బడుగ బలహీన వర్గాల బిడ్డ రాజకీయంగా మొదటిసారి గెలుపొందిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని ఆలేరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ వట్టిపల్లి సిద్ధిరాజు కోరారు. శుక్రవారం రోజున స్థానిక విలేకరితో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా కురుమలకు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యతగాని, అవకాశాలు కల్పించ లేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిన భువనగిరి యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు సబ్బండ వర్గాలు ఓటు వేస్తే 50 వేల బారీ మెజార్టితో విజయం సాధించారు. మేము రాజకీయంగా వెనుకబడి ఉన్నాము. మొదటిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య గెలిచారు. బీర్ల ఐలయ్యకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా గంధం ఊరేగింపు

*ఆలేరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:*

ఆ స్థాన హజ్రత్ సయ్యద్ హమ్మద్ బది యుద్దిన్ ఫిర్ కూత్బ్ ల్ జిందాషా మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలు వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం రోజు ఆలేరు పట్టణ కేంద్రంలో దర్గా సంరక్షకులు బీద ని మధుకుమార్ మదర్ ఇంటి నుండి దర్గా వరకు భక్తి శ్రద్దలతో ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ హాజరయ్యారు. భక్తులు దర్గాపై పూల చదర్ సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా సంరక్షులు బీదని మధుకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా గంధం ఊరేగింపు ఘనంగా నిర్వహించామని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పదో తరగతి వార్షిక పరీక్షల నామ పట్టికల పరిశీలన

*నూతనకల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:*

2023/24 విద్యా సంవత్సరపు 10వ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షల నామ పట్టికలను శుక్రవారం మండల విద్యాధికారి కార్యాలయంలో పరిశీలనాదికారులు పాఠశాలల వారీగా పరిశీలించారు. నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్, కస్తూరిబా గాందీ పాఠశాలల విద్యార్థులు మార్చి 2024లో వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పూర్తి వివరాలు అంతర్జాలలో నమోదు చేసిన, ప్రవేశ పుస్తకంలోని వివరాలను పరిశీలించి ధ్రువీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాదికారి రాములు నాయక్ మాట్లాడుతూ ప్రవేశ పుస్తకములో ఉన్న విద్యార్థుల వివరాలను తల్లిదండ్రుల ధ్రువీకరణతో అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశీలనాదికారులు శివయ్య, బాషిద్, బిక్షం, హరికృష్ణ, రమేస్, జానకిరాములు, వీరస్వామి, లింగస్వామి, రమాకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అర్వపల్లి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు: సుధాకర్‌రెడ్డి

*నూతనకల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుగు అర్వపల్లి శుక్రవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి వారి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్వపల్లి మృతి పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, స్తానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, దరిపెల్లి వీరన్న, జటంగి గణేస్‌యాదవ్, దేవి రెడ్డి నర్సిరెడ్డి, జటంగి సౌనయ్య, ఉప్పుల శ్రీను, మధు, శ్రీకాంత్, వీరబాబు, ఉప్పలయ్య, తదితరులు నివాళులర్పించారు.

## కార్మికుని మృతికి ఆర్దిక సహాయం అందజేత


*రామన్నపేట, డిసెంబరు8 ప్రభాతవార్త*



మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గ్రామపంచాయితీ సీనియర్ కార్మికుడు (వాటర్‌మెన్) తెల్సూరి శంకరయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందగా గ్రామ సర్పంచి అంతటి పద్మారమేష్ బాదిత కుటుంబానికి సంతా పం తెలియజేస్తూ తక్షణ సహాయంగా 10వేల రూపాయల ఆర్దిక సహా యాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాదిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టీ.సి గోగు పద్మసత్తయ్య, ఉపసర్పంచి జెల్లా శ్రీనివాస్, కార్యదర్శి అయ్యప్పరెడ్డి, వార్డు సభ్యులు గోగు వెంకటరమణ, గుంజె గణేష్, రాపోలు లక్ష్మినారయణ, గుర్రం నీరజవెంకటరమణ, కారోబార్ గోగు మహేష్ పాల్గొన్నారు.

## నిధులు ఉన్న మేరకే పనులు చేయాలి

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉన్న నిధుల మేరకు గ్రామ సర పంచ్‌లు పనులు చేయాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని కొన్ని గ్రామ పంచాయితీ లలో నిధులు లేకపోయినా గ్రామ సర్పంచులు సొంతంగా పనులు నిర్వహించి ఆ పనులకు సంబంధించిన బిల్లులు చేయాలని కార్యదర్శులపై ఒత్తిడి తెచ్చి వారిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. మండలంలోని అందరు సర పంచ్‌లు ప్రభుత్వ నిధులు మేరకే పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ,పశువుల కొట్టాలు,పారిశుద్ధ్య పనులపై ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు.అదేవిధంగా హుజూర్‌నగర్ ఎంపిడివోగా పనిచేసిన శాంతకుమారి ఇటీవల బదిలీపైవెళ్లగా ఆమె స్థానంలో ఇంఛార్జ్ ఎంపిడివోగా లావణ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరి ంచారు.ఈ సమావేశంలో కెవి.నర్సిరెడ్డి,గ్రామ సర పంచ్‌లు,కార్యదర్శులు,ఈజిఎస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఏకాదశి నగర సంకీర్తన

## మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

**రాజాపేట ప్రభాతవార్త:**
శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల యుందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. నగర సంకీర్తన భక్తులకు దాత నల్ల శేఖర్ పద్మ దంపతులు ప్రసాదం ప్రత్యేక బహుమతులను అందజేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తనం నిర్వహించడం జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, బిర్రు శ్రీనివాసులు, నాల్ల శేఖర్, పెద్ది సంతోష్, బెజగం శ్రీనివాసులు, ఆడెపు శేఖర్, పి.భార్గవ్, వి.శ్రీమాన్, పి.రామ్ చరణ్, పి.సహిత్, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. శుక్రవారం ఏకాదశి సందర్భంగా ఆలయంలోని దేవతామూర్తులకు పూలమాలల అలంకరణ దాత అయిన పాముకుంట గ్రామానికి చెందిన రంగ యాదగిరి, మణెమ్మ, నర్సింలు, లక్ష్మి, సాత్విక, భార్గవ రాజా, కనకయ్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో కుటుంబ సభ్యుల పేరున దాత కుటుంబం సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని గోత్రనామాలతో అష్టోత్తర పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. వచ్చిన భక్తులకు నాళ్ల శేఖర్ ప్రత్యేక బహుమతులు అందజేశారు.





## యాద్రాద్రి భువనగిరి వార్త

# దివ్యాంగుల అవార్డులకు ఈనెల 10లోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**భువనగిరి ప్రభాతవార్త:**
దివ్యాంగుల సాధికారతా అవార్డులకు ఈనెల 10లోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు, దివ్యాంగ సంక్షేమ అధికారి జి.అన్నపూర్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు 2023 కొరకు ఆసక్తి గల దివ్యాంగుల నుండి, దివ్యాంగుల కొరకు పనిచేస్తున్న వివిధ సంస్థల నుండి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వీయ ఉద్యోగి, ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త, ఉత్తమ క్రీడా వ్యక్తి, ఉత్తమ సంస్థ, బెస్ట్ ఎంప్లాయర్, దివ్యాంగుల కోసం అందుబాటులో ఉండే విభాగం, సాంస్కృతిక కార్యక్రమాలలో వైకల్యాలున్న వ్యక్తులకు అవార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 10వ తేదీలోగా అన్ని వివరాలతో ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె అట్టి ప్రకటనలో కోరారు.

# ఎనుముల కొండల్ రెడ్డిని కలిసిన బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డిని శుక్రవారం ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీర్ల ఐలయ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి లడ్డు ప్రసాదాన్ని కొండల్‌రెడ్డికు అందజేశారు.

# కడియం సోమయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవా నిరతి

**మోత్కూర్ ప్రభాతవార్త:**
కడియం సోమక్క మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీల్ చైర్‌ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి, ట్రస్ట్ ఫౌండర్ కడియం రామచంద్రయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జి, ట్రస్ట్ చైర్మన్ కడియం కళ్యాణ్ చందర్ అందించారు. పనకబండ గ్రామంలో పొన్నబోయిన కృష్ణవేణి అనే మహిళ 85 శాతం దివ్యాంగురాలు కావడంతో తనకు వీల్ చైర్ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా వారికి పెన్షన్ కూడా రావట్లేదు అని చెప్పడంతో వారు వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పనకబండ నాయకులు మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా భానోత్ సాయిరాం నియామకం


**తుర్కపల్లి ప్రభాతవార్త:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలానికి చెందిన బానోతు సాయిరాం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక చేసిన విద్యార్థి పరిషత్ పెద్దలందరికీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఏబీవీపీ డిసెంబర్ 7,8,9,10వ తేదీల్లో నిర్వహించే 69వ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 33 జిల్లాలకు సంబంధించిన కార్యకర్తలు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

**మోత్కూర్ ప్రభాతవార్త:**
మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యానికి మద్దతు ధర పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు మళ్ళీ పోలం పనులలో నిమగ్న అవుతున్న సమయంలో ఇంకా జిల్లాలో 30 శాతం పైగా ధాన్యం కొనుగోలు కాకుండా మిగిలి ఉన్నదని, వెంటనే నూతన ప్రభుత్వం పెంచుతాన, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అమలు చేస్తూ మద్దతు ధర పెంచి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బలరాజ్ గౌడ్, కల్లూరి మల్లేశం, దశరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, జిల్లా నాయకులు బుర్రు అనిల్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

**-ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన నన్ను చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ఆలేరు నియోజకవర్గ అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారనని నూతన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు అందజేస్తానని అన్నారు. ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు.

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసిన ప్రముఖులు**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన బీర్ల ఐలయ్యను శుక్రవారం యాదాద్రి భువనగిరి ఆర్డీఓ ఎంవీ భూపాల్ రెడ్డి, ఆలేరు రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట సిఐ రమేష్, తుర్కపల్లి మండల ఎస్ఐ రాఘవేందర్ గౌడ్, రాజాపేట మండల ఎస్ఐ సుధాకర్ రెడ్డి, మోటకొండూర్ మండల ఎస్ఐ తేజం రెడ్డి, ఆలేరు ఎస్ఐ వెంకట శ్రీను, గుండాల ఎస్ఐ యకాన్న, యాదగిరిగుట్ట మండల ఎంపీడీఓ జ్ఞాప్రకాశ్ రావు, ఎంపీఓ సలీమ్ తదితరులు బీర్ల ఐలయ్యని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మర్కుకు శ్రీ యతివర భావానంద భారతి స్వామివారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాధ గురుదేవుల ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాధపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక మాసం బహుళ పక్షం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి చిన్న గౌరాయపల్లి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ సంకీర్తన చేయడం జరిగింది. భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, బొడ్డుల వెంకటేశం, బింగి శివరాజ్, కటకం సంతోష్, చేన్న బాల సిద్ధులు, కటకం శ్రీనివాస్, బెజగం ఆత్మలింగం, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, దుదుక బాలాజీ, బింగి అశోక్, రేగొండ వెంకటేశం, చిప్ప సుదర్శన్, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, బొడ్డు పాండరి, బల్ల నాగభూషణం, ఆడెపు శివ, చేన్న నరసింహులు, లోక శ్రీనివాస్, సామల గౌతమ కృష్ణ, సామల రమేష్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీక దీపారాధన



**రాజాపేట ప్రభాతవార్త:**
ఏకాదశి పర్వదినం కార్తీక మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తులు సామూహిక దీపారాధన నిర్వహించారు. వేకువజామున తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో తులసి, ఉసిరి, బిల్వదలాల చెట్ల వద్ద దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శేఖర్, బెజుగం శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, ఆడెపు శేఖర్, బిరు శ్రీనివాసులు, ఉప్పల రమేష్, వి.శ్రీమాన్, పి.రామ్‌చరణ్, పి.సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను గుర్తించడం అభినందనీయం

### బొమ్మ లక్ష్మీనారాయణ
### తెలంగాణ సాయుధ పోరాట సంఘం అధ్యక్షులు



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**
1969 తెలంగాణ సాయుధ పోరాట ఆమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం అభినందనీయమని, తెలంగాణ సాయుధ పోరాట సంఘం అధ్యక్షులు సిపిఐఎం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపేందుకు సూర్యాపేట నుండి హైద్రాబాదుకు వెళ్తూ నార్కట్‌పల్లి దుర్గా హోటల్‌లో ఆగి 1969 సాయుధ తెలంగాణ పోరాటం దళ అధ్యక్షునిగా పని చేసిన దేవరశెట్టి మధుసూధన్, శారదాంబ దంపతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో గత ప్రభుత్వాలు అమరుల త్యాగాలను గుర్తించి నెలకి రూ.25వేల రూపాయల పెన్షన్ ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము కుటుంబానికి ఆదుకోవడానికి రూ.25లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడం హర్షదాయకమని చెప్పారు. ప్రమాణస్వీకారం రోజు 250 మంది తెలంగాణ సాయుధ పోరాట పోరాట యోధుల కుటుంబ సభ్యులను ఆహ్వానించడం శుభపరిణామమని అన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటగా హైద్రాబాదులోని గన్‌పార్క్ దగ్గర అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అనంతరం నూతన బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేయునట్లు చెప్పారు. త్వరలోనే సాయుధ తెలంగాణ పోరాట యోధుల కుటుంబ సభ్యులచే రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అభినందన సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ పోరాట సభ్యులు దేవత్ కిషన్ నాయక్, చేను పెద్దయ్య, కొత్త ఉరువయ్య, మిరియాల మధుసూధన్, నాసిని నరసింహారావు, చామల జగదీష్, బత్తుల కలమ్మ, బంధు రుద్రమ్మ, బెత్తం భద్రమ్మ, దేవరశెట్టి నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవాలను విజవంతం చేయాలి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**
తెలంగాణ సాధనకు కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకలు అదే విధంగా నూతనంగా ఎన్నికైన శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహిస్తున్న ఘనమైన వేడుకలను నేడు నార్కట్‌పల్లి బస్టాండ్ వద్ద నిర్వహించనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజి ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోమటిరెడ్డి సోదరుల అభిమానులు, వేముల వీరేశం అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నార్కట్‌పల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా వాసవీ మాత పూజలు



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**
కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవీ నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్‌లో గల ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీశ్రీ వాసవీమాత అమ్మవారికి మండల ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకములు, సుగంధద్రవ్య అభిషేకములు, పట్టువస్త్రాలంకరణ, కనకాభిషేకములు, నిర్వహించిన అనంతరం వాసవీ చరిత్ర పారాయణము, సహస్రనామపారాయణము, భజనలు నిర్వహించి అమ్మవారిని స్తుతించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి, హైద్రాబాదులకు చెందిన ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్

### సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో శుక్రవారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెడికల్ క్యాంపు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఎండి, చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని రఘునాధపురం గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపులో ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు చేసి ఉచితంగానే డాక్టర్ సంప్రదింపులు జరుగుతాయి. ఆ తరువాత వారికి సంబంధించిన మోకాళ్ళ నొప్పులకు, నడుము నొప్పులు, దగ్గు, దమ్ము, జ్వరం, ఆయాసం, తలనొప్పి, ఆకలి లేకపోవడం, సర్ది, దురద, బలానికి మందులు, చిన్న పిల్లలకి, రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు ఇంకా తదితర మందులు కూడా ఉచితంగా ఇస్తారని, ఇంకా ఎవరికైనా ఏమైనా రక్త పరీక్షలు, ఎక్స్రేలు, స్కానింగ్‌లు బలానికి మందులు, సి.టీ మెదడు, మోకాళ్ళకు, నడుముకి ఎంఆర్ఐ స్కానింగ్‌లు, ఆపరేషన్‌లు ఉన్న కూడా వారిని ఎంపిక చేసి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగానే చేస్తారని డాక్టర్‌ల క్యాంప్ బృందం వారు తెలిపారు. కావున అందరూ ఈ అవకాశాన్ని గ్రామంలోని



ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ గ్రామప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:**
గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (స్పెషల్ జడ్జి ఎన్‌డీపీఎస్ యాక్టు) ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో 23.02.2021న భద్రాచలం ఫారెస్టు చెక్ పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా ఒరిస్సా రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు హైదరాబాద్‌లో అమ్ముకొని అధిక లాభాలకు అమ్ముదామని విశాఖపట్నంకు చెందిన కొర్రా రవి, కిల్లో భగవాన్, కొర్రా రాజారావు, పంగి బాలమ్మ, కొర్ర దారాబాబు, హైదరాబాద్‌కు చెందిన నర్సింగ్‌లు 28 కేజీల గంజాయిని తరలిస్తున్నారు. పోలీసులు పట్టుకొని అప్పటి సీఐ స్వామికి ఫిర్యాదు చేయగా ఆయన కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో నలుగురు సాక్షుల విచారణ అనంతరం రవి, రాజారావు, బాలమ్మలపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి పది సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.లక్ష చొప్పున జరిమానా విధించారు. భగవాన్, నరినసంగ్‌లు పరారీలో ఉన్నారు. కొర్రా దారాబాబుపై నేరం రుజువు కాలేదని కేసు కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు.



## వర్షానికి కూలిన ఇల్లు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8:**
మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరాయిగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు సపక నాగమణి అనే నిరుపేద మహిళ ఇల్లు కూలింది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఇల్లు కూలి పోవడంతో పక్కన ఉన్న వారు తల్లి, బిడ్డను క్షేమంగా బయటకు తీసుకువచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. మండల తహసీల్దార్. మణుగూరు మున్సిపల్ కమీషనర్‌లు వర్షంతో కూలిన ఇంటిని పరిశీలించి నిరుపేద మహిళలను ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం అందజేసి అదుకోవాలని, కొత్తగా ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, మణుగూరు పట్టణ కార్యదర్శి బీరా రమేష్ కోరారు.